


నవభూమి

జిల్లా అనుబంధం

14 జూన్ ,2025 శనివారం పేజీలు:7

www.epaper.navabhoomi.in

# తగ్గిన అడ్మిషన్లు

- ఆదరణ తగ్గిన ఇంటర్ విద్య
- వృత్తి విద్యాకోర్సుల్లోనూ అదే పరిస్థితి
- ఖమ్మంజిల్లాలో మొత్తం 21 కళాశాలలు
- కాలేజీల నిర్వహణలో సర్కార్ నిర్లక్ష్యం
- ఆసక్తి చూపని విద్యార్థులు



**ఖమ్మం-నవభూమిబ్యూరో**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలు నానాటికీ ప్రాభవాన్ని కోల్పోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టకపోవడంతో ఈ ఏడాది ఇంటర్మీడియట్ విద్య కళావిహీనంగా కనిపిస్తున్నది. విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంటర్ విద్యను పూర్తిగా నిర్లక్ష్యం చేసిన ధోరణి కనిపిస్తున్నది. పట్టణ ప్రాంతాల్లో ఇబ్బడిముబ్బడిగా చేరే విద్యార్థులు సైతం ఈ విద్యాసంవత్సరం విముఖత చూపిస్తున్నారు.

కనీస వసతులు లేక కునారిల్లుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరడం లేదు.. ప్రైవేట్ కళాశాలల వెంటే పరుగులు పెడుతున్నారు. ఇప్పటివరకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు రాగా, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు రాకపోవడం గమనార్హం.

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఖమ్మం నగరంలోని నయాబజార్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం(2023-24) అడ్మిషన్లు 300 అయ్యాయి. ఇప్పుడు అదే కళాశాలలో ఈ విద్యా సంవత్సరం(2025-26) కేవలం 40 అడ్మిషన్లు మాత్రమే పూర్తయ్యాయి. జిల్లాలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగిన కళాశాలగా నయాబజార్‌కు పేరున్నప్పటికీ గత ఏడాది వచ్చిన వరదల వల్ల కళాశాలలో చాలా సమస్యలు తిష్టవేశాయి.

ప్రభుత్వం ఏదో నామమాత్రంగా స్పందించగా.. దాతల సహకారంతో కళాశాలను మళ్లీ నిర్వహణలోకి తీసుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఈ కళాశాలలో అడ్మిషన్లు బాగా తగ్గాయి. 2015లో కేసీఆర్ ప్రభుత్వం పలు కళాశాలలకు ఊపిరిపోసింది. పేద విద్యార్థులు పదో తరగతితో చదువు ఆపేయాల్సిన దుస్థితి అసలే ఉండొద్దని, ఉన్నత విద్యను సామాన్యుడికి కూడా చేరువ చేశారు అప్పటి సీఎం కేసీఆర్. దీంతో మూత పడతాయనుకున్న పలు గ్రామీణ ప్రాంత ప్రభుత్వ జూనియర్ కళాశాలలు పేద విద్యార్థుల చేరికతో కళకళలాడాయి.

బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మంజూరైన, మంజూరుకాని పోస్టులకు సైతం ఫుల్, పార్ట్ టైం ఉద్యోగులను నియమించి జీతాలు చెల్లించింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పరిస్థితి లేదు. ఇద్దరేసి అధ్యాపకులతో నడవాల్సిన వృత్తి విద్యాకోర్సులను ఒక్కరికే పరిమితం చేసి విద్యార్థుల అడ్మిషన్లకు అవకాశం లేకుండా చేసింది. రెండో సార్ లేకపోవడంతో అడ్మిషన్లు తగ్గిపోతున్నాయి. ఒక్క అధ్యాపకుడే ప్రథమ, ద్వితీయ సంవత్సరంలోని విద్యార్థులకు చదువు చెప్పాల్సిన పరిస్థితి నెలకొంది. దీనివల్ల వృత్తి విద్యాకోర్సుల్లో చేరడానికి విద్యార్థులు సుముఖత చూపించడం లేదు.

ప్ర బ ు ం త్వ జూనియర్ కళాశాలలు ప్రారంభంకాగానే కనీసం మౌలిక వసతుల కోసం అవసరమైన నిధులు మంజూరు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తాత్సారం చేస్తున్నది. పలుమార్లు కళాశాలల ప్రిన్సిపాల్స్ విజ్ఞప్తుల మేరకు ఈ ఏడాది రూ.10 వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నది. కళాశాలలో టాయిలెట్స్ శుభ్రం చేయడానికి, తరగతి గదులను సక్రమంగా నిర్వహించడానికి ఒక్క కళాశాలకు కూడా స్వీపర్లు, స్కావెంజర్లు లేరు. గత ప్రభుత్వం మాత్రం కళాశాలల్లో మిగులు ప్రత్యేక ఫీజులను అందుకు వినియోగించుకోవచ్చంటూ అనుమతులు ఇచ్చింది. కళాశాలల్లో నెలకొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కొందరు దాతల సహాయం కోసం వెతుకులాడుతుండగా, మరికొందరు తమ జేబుల్లో నుంచి ఖర్చు పెడుతున్నారు.

ప్రైవేట్ కళాశాలలు డిసెంబర్, జనవరికల్లా అడ్మిషన్లు పూర్తిచేస్తున్నాయి. ప్రభుత్వ కళాశాలల్లో మే, జూన్‌లో అడ్మిషన్లు తీసుకుంటున్నారు. ఖమ్మం జిల్లాలోని మొత్తం 21 జూనియర్ కళాశాలల్లో సుమారు 50కిపైగా అధ్యాపక పోస్టులు ఖాళీ ఉన్నాయి. విద్యార్థుల సంఖ్య తక్కువగా పలు కళాశాలల ప్రిన్సిపాల్స్ గత సంవత్సరాల్లో చదువు మానేసిన తమ కళాశాల విద్యార్థులనే తిరిగి ప్రవేశాలు కల్పించి విద్యార్థులు పెరిగినట్లుగా చూపించి అతిథి అధ్యాపక పోస్టులను కొనసాగించే ప్రయత్నం చేస్తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.

ఇటీవల ప్రిన్సిపాల్స్ జూమ్ సమావేశంలో ఇంటర్ బోర్డు కార్యదర్శి చేసిన వ్యాఖ్య కొంత ఆశ్చర్యాన్ని కలిగించింది. పట్టణాలకు చేరువగా ఉన్న కొన్ని ప్రభుత్వ కళాశాలలు ప్రైవేట్ కళాశాలల్లో చదివే విద్యార్థుల వివరాలను ప్రభుత్వ కళాశాలల్లో నమోదు చేయించి తమ కళాశాలల పేరుతో బోధన కొనసాగిస్తున్నట్లుగా బోర్డును తప్పుదారి పట్టిస్తున్నట్లుగా వ్యాఖ్యానించారు.

జిల్లాలో 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలలున్నాయి. వీటిల్లో 16 కళాశాలల్లో 50లోపే అడ్మిషన్లు ఉన్నాయి. 50కిపైగా అడ్మిషన్లు కళాశాలలు పెనుబల్లి 65, సింగరేణి 81, ఏన్కూరు 54, ఖమ్మం బాలికల కళాశాల 76, ఏఎస్ఆర్ కళాశాలలో 146 జనరల్ సీట్లలో అడ్మిషన్లు నమోదయ్యాయి. తిరుమలాయపాలెం 2, కామేపల్లి 3, వేంసూరు 5, బోనకల్ 10, ముదిగొండ 13, వైరా 15, సత్తుపల్లి 22, సత్తుపల్లి బాలికలు 33, నయాబజార్ ఖమ్మం 30, బనిగండ్లపాడు 23, చింతకాని 31, కల్లూరు 33, నేలకొండపల్లి 40, సిరిపురంలో 42 అడ్మిషన్లు అయ్యాయి.




# ఆగని మైక్రో ఫైనాన్స్ వేధింపులు

## బాధిత మహిళల ఆవేదన

**కొత్తగూడెం జూన్ 13 నవభూమి ప్రతినిధి:** రామవరం వివిఎంపి గ్రౌండ్ లో శుక్రవారం ప్రైవేట్ బ్యాంకులు, మైక్రో ఫైనాన్స్ వారు ఇబ్బంది పెడుతున్న మహిళల సమావేశం నిర్వహించారు.రామవరంలో ఏడు వార్డులు పరిధిలో ఉన్న మహిళలని ఇబ్బంది పెడుతున్న బందన బ్యాంక్, షేర్మల బ్యాంక్, అన్నపూర్ణ బ్యాంక్, బిఆర్ఎల్ బ్యాంక్, డబల్ ఎక్స్ ఎల్ బ్యాంక్,యూనిటీ బ్యాంక్, తిరుమల బ్యాంక్ ల వాళ్లు వారాల లోన్లు ఇచ్చి మహిళలని లోన్లు వసూలు చేసే క్రమంలో ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ, వీడియోలు తీస్తూ అసభ్యకర పదజాలాలతో దూషిస్తున్న ఈ బ్యాంకులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కంచర్ల జమలయ్య విజ్ఞప్తి చేశారు. లోన్లు పేరుతో మొదటి గానే ఇన్సూరెన్స్ పేరుతో రూ.3వేలు, కమిషన్ పేరుతో రూ.2 వేలు వసూలు చేస్తూ ఇబ్బందులు పెడుతున్న ఈ ప్రైవేటు బ్యాంకులపై తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఉక్కు పాద మోపాలని ప్రభుత్వాన్ని కోరారు. మహిళల పట్ల సభ్యంగా ప్రవర్తిస్తే ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను కోరారు. వాళ్లు పెట్టే ఇబ్బందులు తాళ లేక ఈ మధ్యకాలంలోనే ఒక మహిళ ఉరి వేసుకున్న సంగతి మరవకముందే, ఈ ప్రైవేటు బ్యాంకుల రికవరీ చేసే గుమస్తాలు ఆగడాలు అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్, కనుకుంట్ల శ్రీనివాస్, సనప వీరభద్రం, మహిళా సమైక్య నాయకురాలు ధార లక్ష్మి, అన్నపూర్ణ, సుభద్ర, సుగుణ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ అనుదీప్ బాధ్యతల స్వీకరణ

**ఖమ్మం-నవభూమి :** ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా అనుదీప్ దురిశెట్టి శుక్రవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఐఏఎస్‌ల బదిలీలలో భాగంగా హైదరాబాద్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న అనుదీప్ దురిశెట్టి ఖమ్మం కలెక్టర్‌గా బదిలీ అయిన విషయం విదితమే.



ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌కు చేరుకున్న ఆయన తన చాంబర్‌లో కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అనుదీప్‌ను.. అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాసరెడ్డి, డీఆర్వో పద్మశ్రీ, జడ్పీ సీఈవో దీక్షారైనా, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, తహసీల్దార్లు, కలెక్టరేట్‌లోని వివిధ సెక్షన్ల పర్యవేక్షకులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు.

# మొబైల్ ఫోన్లు అప్పగింత

- వివరాలు వెల్లడించిన అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు
- కమిషనరేట్ పరిధిలో 2276 మొబైల్ ఫోన్లు రికవరీ







**ఖమ్మం, క్రైం, నవభూమి, జూన్ 13:** పోగొట్టుకున్న13 మొబైల్ ఫోన్లను (సిఈఐఆర్) సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు తెలిపారు. పోగొట్టుకున్న, చోరీకి గురైన మొబైల్ ఫోన్ ను బాధితులు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో మొబైల్ ఫోన్ ట్రాక్ చేసిన ఐటి సెల్ బృందం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనలతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో యజమానులకు అడిషనల్ డీసీపీ చేతుల మీదుగా శుక్రవారం అప్పగించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ విధానంతో సుమారు నాలుగు లక్షల విలువ గల 13 ఫోన్లను గుర్తించి వాటి యజమానులకు అప్పగించినట్లు తెలిపారు. ఒక్కొక్క మొబైల్ ఫోన్ యాబై వేల నుండి 10 వేల రూపాయలు ఖరీదు గల ఫోన్లను ట్రాక్ చేయడం జరిగిందన్నారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే 4483 మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నట్లు పోర్టల్ ఫిర్యాదులు నమోదు కాగా 2276 ఫోన్ల ట్రాక్ ను సిఈఐఆర్ ద్వారా గుర్తించి మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు.ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని, ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్న నగదు లావాదేవీలు చేయాలన్న మొబైల్ ఫోన్ పైనే ఆదారపడేంతగా ప్రాదాన్యం సంతరించుకుందన్నారు. మొబైల్ ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న, చోరికి గురైతే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించనవసరం కష్టమేనని అన్నారు. పోయిన ఫోన్ లను గుర్తించడానికి పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందన్నారు. సెల్ ఫోన్ల రికవరీ లో కీలకంగా వ్యవహరించిన ఐటి సెల్ ఎస్సై సత్యనారాయణ, టెక్నికల్ బృందాన్ని ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ అభినందించారు.

## ఏరియా హాస్పిటల్ పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు చెల్లించాలి

### యూనియన్ గౌరవ అధ్యక్షులు తడికమళ్ళ యోబు



**సత్తుపల్లి, నవభూమి, జూన్ 14 :** ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని యూనియన్ గౌరవాధ్యక్షులు తడికముల యోబు ఆధ్వర్యంలో హాస్పటల్ సూపర్డెంట్ వెంకటేశ్వర్లుకు శుక్రవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా యోబు మాట్లాడుతూ వాచ్మెన్, పేషంట్ కేర్, పారిశుద్ధ కార్మికులకు గత ఐదు నెలలుగా వేతనాలు చెల్లించటం లేదన్నారు. ఐదు నెలల వేతనం ఇవ్వకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో వారు విధులు ఎలా నిర్వర్తిస్తారని ప్రశ్నించారు. జరిగిన ఆలస్యాన్ని ప్రభుత్వ యంత్రాంగం గుర్తించి వారికి వెంటనే వేతనాలు చెల్లించడం ద్వారా ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. వేతనాలు చెల్లించకపోయిన ఆసుపత్రికి వచ్చే రోగుల ఆరోగ్య పరిరక్షణ దృష్టిలో ఉంచుకొని పనులు చేస్తున్నారన్నారు. శుద్ధ కార్మికులు ఒకరోజు విధులు నిర్వహించకపోతే ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా మారుతాయి అన్నారు. వైద్య సేవ కోసం వచ్చే రోగులతో పాటు వైద్యులు కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది అన్నారు. పారిశుధ్య పనులకు ఉన్న ప్రాధాన్యతను గుర్తించి ప్రభుత్వం వారికి అండగా నిలవాలని అన్నారు. వేతనాలు అందించడం ద్వారా వారి గౌరవంగా జీవించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది శ్రీనివాసరావు . యశోద. రమణ. లక్ష్మి. రమ్య. రవి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ గుడికి ఘనంగా పంచామృతాభిషేకం

**పాల్వంచ టౌన్ జూన్13 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, కేశ్వాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో శుక్రవారం దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజినీకుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి పంచామృతములతో వైభవంగా అభిషేకం నిర్వహించారు. ముందుగా మేళా తాళాలతో దేవస్థానం అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించారు. అనంతరం దేవస్థానంలోని అమ్మవారి మూల విరాట్ కు పంచా అమృతాలతో అభిషేకం, పంచా హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.





## తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో భద్రాద్రి కలెక్టర్ వినతి





**పాల్వంచటౌన్ జూన్ 13 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారలకు ఇచ్చిన హామీలతో పాటు కొన్ని సంక్షేమ డిమాండ్లను అమలు చేయాలని శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు, పాల్వంచ తహశీల్దార్ కార్యాలయంలో తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. తెలంగాణ తొలి దశలో ఉద్యమంలో 369 మంది, మలి దశ తెలంగాణ ఉద్యమంలో 1200 మంది ఉద్యమకారులు అసువులు బాషారని, వారి త్యాగాల ఫలితంగా సిద్ధించిన తెలంగాణలో ఉద్యమకారుల సమస్యలను తీర్చడానికి ప్రభుత్వం ముందుకు వచ్చినా నేటికి తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేసారు.ప్రభుత్వం ప్రకటించిన హామీలతో పాటు కాంట్రాక్టు పనులన్నింటిని, వంద శాతం ఉద్యోగాలు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలను తెలంగాణ మూల వాసులకే ఇవ్వాలని, తెలంగాణ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, ఉద్యమ కారులకు గుర్తింపు కార్డులు అందచేయాలని, ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పధకాలలో ఉద్యమ కారులకు వాటా ఇవ్వాలని, తెలంగాణ లో సెటిల్ అయిన ఆంధ్రప్రదేశ్ వాళ్లకు నిధులు, నీళు ,,నియామక ఉద్యోగాల్లో అవకాశం ఇవ్వరాదనే తొమ్మిది ప్రధాన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందచేసారు. ఈ వినతి పత్రాన్ని అందచేసిన వారిలో తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర నాయకులు మల్లెల రామనాధం, షేక్ నబీ సాహెబ్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బరగడి దేవదానం, లీగల్ సెల్ అధ్యక్షుడు కుడికాల ఆంజనేయులు, పాల్వంచ మండల నాయకులు యస్.డీ.టీ హుస్సేన్, బుడగం నాగేశ్వరరావు, యం.నాగిరెడ్డి, బండి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డిసిహెచ్ఎస్ రవిబాబు

**ఇల్లెందు జూన్ 13 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమీషనర్ డాక్టర్ అజయ్ పుట్టినరోజును పురష్కరించుకుని శుక్రవారం టివివిపి కమిషనర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు, జిల్లాలోని వివిధ టివివిపి వైద్య శాల సూపరింటెండెంట్ లు రామకృష్ణ, ముక్కంటేశ్వర రావు, పలువురు వైద్యులు కలిసి రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో, పూల బొకేతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.



## పోలవరం పాఠశాలలో అక్షరాభ్యాస మహోత్సవం





**బూర్గంపాడు జూన్ 13 నవభూమి:** మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పోలవరం ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాస వేడుక ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఉమా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. చిన్నారుల విద్యారంభం ఘనంగా జరుపుతూ పాఠశాల ఆవరణం పండగ మాదిరిగా మారిపోయింది. పిల్లలందరికీ పలకలు, బలపాలతో పాటు పండ్లు, స్వీట్లు బహుమతులుగా అందించడం జరిగింది. ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఉమా మాట్లాడుతూ చిన్నారి చేతిలో అక్షరాన్ని పట్టించడం ఒక పుణ్య కార్యమని, విద్యా బీజాన్ని నాటే ఈ వేడుక చిన్నారి భవిష్యత్తుకి మార్గదర్శకమవుతుంది అన్నారు. ఉపాధ్యాయురాలు శిరీష, ఏఏపిసి చైర్ పర్సన్ శ్రీమతి చిలకమ్మ, అంగన్వాడి టీచర్ సుశీల మహిళా సంఘ సభ్యులు, ఆశా వర్కర్లు, తల్లిదండ్రులు పాల్గొనారు ఏ ఏ పి సి చైర్ పర్సన్ శ్రీమతి చిలకమ్మ మాట్లాడుతూ ఈ తరహా కార్యక్రమాలు పిల్లల్లో విద్యపై ఆసక్తిని పెంపొందిస్తాయని, పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

## ఇద్దరు మిత్రుల మధ్య వివాదం

### కోడి కత్తితో దాడి

### శృతిమించుతున్న మద్యం రాయుళ్ల అరాచకాలు

**కల్లూరు, నవభూమి, జూన్ 13:** కల్లూరు ఎన్ఎస్పి అడ్డాలోని ఓ బెల్ట్ షాప్ లో ఇద్దరు మిత్రుల మధ్య ఘర్షణ నెలకొంది. విచక్షణ కోల్పోయిన ఓ మిత్రుడు కోడి కత్తితో స్నేహితుడిపై దాడి చేయడంతో తీవ్ర గాయమై అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. స్థానికుల కథనం ప్రకారం శుక్రవారం సాయంత్రం కల్లూరుకు చెందిన రాజు, అతని మిత్రుడు రవి మద్యం సేవిస్తూ ఘర్షణ పడ్డారు. క్షణికావేశంలో రాజు కోడి కత్తితో రవి మేడ భాగంలో బలంగా పొడిచాడు. తీవ్ర రక్తస్రావం కాగా స్థానికులు కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిర్వహించి, మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. శుక్రవారం సాయంకాలం వరకు బాధితులు ఫిర్యాదు చేయలేదని పోలీసులు తెలిపారు. కల్లూరులో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఎక్కడపడితే అక్కడ కొనసాగుతున్నడంతో మద్యం రాయుళ్ల అరాచకాలు ఎక్కువయ్యాయి. బాహ్య ప్రదేశాలలో, పాఠశాల, కళాశాలలకు దగ్గరలో, ఇళ్ల సముదాయాలు, జననివాసాలకు దగ్గరలో, సందు గొందులలో మద్యం ప్రియులు గుంపులుగా చేరి మద్యం సేవిస్తూ అరాచకాలు సృష్టిస్తున్నారు. దీంతో పరిసర ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎన్ఎస్పి లో ఎన్ని అరాచకాలు జరిగినా, సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రజల నుండి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కట్టడి చేయాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, పోలీసులు నిఘా ఉంచి అరికట్టాలని కోరుతున్నారు.





### రైట్అప్ ఒకటి మాట్లాడుతున్న శ్రీ లక్ష్మి చాకలి కులస్తులను

# ఎస్‌సి జాబితాలో చేర్చాలి

◆ చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీలక్ష్మి



**చింతకాని,నవభూమి, జూన్ 13:** చాకలి కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలో బొప్పారం గ్రామం ఆత్మ కమిటీ డైరెక్టర్ చట్టు వెంకటేశ్వర్లు నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల మ్యానిఫెస్టోలో ఎస్సీ రిజర్వేషన్ అంశం చేర్చాలని, వాషర్ మెన్ ఫెడరేషన్ పునరుద్ధరించి పాలకవర్గాన్ని నియమించాలని డిమాండ్ చేశారు దళిత బంధువులాగా చాకలి బంధు పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, హైదరాబాదులో 5 ఎకరాలు స్థలము, చాకలి ఐలమ్మ భవనం ,విద్యార్థిని విద్యార్థులకు వేరువేరు హాస్టల్ భవనాలు 10 కోట్లతో నిర్మాణం చేపట్టాలన్నారు. చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంకుబండు మీద నిర్మించాలని, ఆమె పేరును జనగాం జిల్లాకు నామకరణం చేయాలని ఆమె అన్నారు. చాకలి విద్యార్థినీ విద్యార్థులకు ప్రతి జిల్లాలో హాస్టల్స్ నిర్మించాలని, చాకలి వృత్తిదారుల ను అసంఘటిత రంగ కార్మికులుగా గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, చాకలి వృత్తిదారులు బట్టలు ఉతుకుతూ చెరువులు ఇతర నీటి వనరుల్లో ప్రమాదవశాత్తు పడి చనిపోయిన వారికి కార్మిక చట్టం వర్తింపజేసి 5 లక్షల ఎక్స్ గ్రేషియ ఇవ్వాలని ,చాకలి యువకులకు బ్యాంకులతో సంబంధం లేకుండా రుణాలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. చేపల చెరువులపై మా హక్కు మాకే కేటాయించి 343 జీవో కొనసాగించాలని, తెలంగాణ వ్యాప్తంగా మా చెరువులు మాకే ఇవ్వాలని ఆమె అన్నారు. జీవో నెంబర్ 17 ప్రకారం మా చాకలి ఇనాం భూములు మాకు దక్కాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు విధానం రద్దుచేసి ప్రభుత్వ సంస్థల్లో హాస్టల్స్ హాస్పిటల్స్ లో బట్టలు ఉతికే మిషన్స్ చాకలి కులస్తులకు ఇవ్వాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా మన భారతదేశంలో 18 రాష్ట్రాల్లో చాకలి కులస్తులు ఎస్సీ జాబితాలో ఉన్నారని, మన తెలుగు రాష్ట్రాల్లో మాత్రమే బి సి ఏ లో ఉన్నారని మమ్మల్ని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఎస్సీ జాబితాలో చేర్చే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ సట్టు వెంకటేశ్వర్లు, చాకలి ఎస్సీ సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి గండారపు రామారావు,సట్టు బజారు, రాములు , ముదిగొండ వెంకటప్పయ్య, రామలింగయ్య, మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ రావుకు ఉత్తమ జర్నలిస్టు అవార్డు

◆ నేడు గవర్నర్ చేతుల మీదుగా అందుకోనున్న ఉత్తమ పరిశోధన జర్నలిస్టు అవార్డు



**హైదరాబాద్ జూన్ 13 నవభూమి** స్టేట్ బ్యూరో చీఫ్: నిత్య చైతన్య శీలురైన పాత్రికేయ రంగంలోని మిత్రులందరినీ సంఘటితం చేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా, తెలంగాణ శాఖ జాతీయ పురస్కారాలను అందించనుంది. సమాజ హితాన్ని కాంక్షించి అక్షరాన్వేషణలో అలుపెరుగని కృషి చేస్తున్న పాత్రికేయ మిత్రులకు వీటిని అందించేందుకు 14వ తేదీన హైదరాబాద్ లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో వివిధ విభాగాల్లో వీటిని అందజేస్తుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, విశిష్ట అతిథిగా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు సంజయ్ ఉపాధ్యాయ పాల్గొంటున్నారు. ఉత్తమ పరిశోధన జర్నలిస్టు అవార్డు ను సీనియర్ జర్నలిస్ట్ నారా సుబ్రహ్మణ్యేశ్వరరావు (ఎన్ ఎస్ రావు) అందుకోనున్నారు. ఎన్ ఎస్ రావు గురించి:సుదీర్ఘ జర్నలిజ అనుభవం కలిగిన ఉత్తర తెలంగాణ మోస్ట్ పాపులర్ జర్నలిస్ట్ నారా సుబ్రహ్మణ్యేశ్వరరావు. మూడున్నర దశాబ్దాల క్రితం మొదలైన జర్నలిజ ప్రస్థానం, నేటికీ నిరాటంకంగా ఉన్నది. 1989లో నాటి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఏటూరు నాగారం మండల కేంద్రం నుంచి మొదలైన కెరీర్ ఆంధ్రజ్యోతి, ఈనాడు దినపత్రికల్లో మండల విలేకరిగా కొనసాగగా, 1996 లో ప్రారంభమైన వార్త జాతీయ దినపత్రికలో స్టాఫ్ రిపోర్టర్ గా, బ్యూరో ఇన్చార్జిగా, స్టేట్ బ్యూరోలో సుదీర్ఘకాలం పాటు కొనసాగాడు. 2014లో స్వరాష్ట్ర కళ సాకారమైన అనంతరం పురుడు పోసుకున్న తెలంగాణ దినపత్రిక మన తెలంగాణలో స్టేట్ బ్యూరోగా మూడేళ్లు, 99 టీవీలో రీజనల్ రిపోర్టర్ గా ఏడాది కాలం, మెట్రో ఇండియా ఇంగ్లీష్ దినపత్రికలో రెండేళ్ల పాటు, ది పయనీర్ ఇంగ్లీష్ దినపత్రికలో తెలంగాణ స్టేట్ నెట్వర్క్ ఇన్చార్జిగా రెండేళ్ల పాటు, ప్రస్తుతం డెక్కన్ విజన్ ఇంగ్లీష్ డైలీ లో తెలంగాణ నెట్వర్క్ ఇన్చార్జిగా కొనసాగుతున్నాడు. వృత్తినే దైవంగా భావిస్తూ ప్రజాసేవయే పరమావధిగా నీతి నిజాయితీ నిబద్ధతతో విధులు నిర్వహిస్తు అనేక సంచలనాత్మకమైన కథనాలు తన కలం నుంచి జాలువారించారు. కొత్తగూడెం సింగరేణి బొగ్గు గనుల్లో అధికారుల కక్కుర్తి తనంతో జరుగుతున్న అవినీతి అక్రమాలను వెలికి తీసి, కోట్లాది రూపాయల ప్రభుత్వ ఖజానాను ఆదా చేశారు. ఏటూరునాగారం అటవీ ప్రాంతంలో ఆదివాసీ గిరిజనులకు వైద్య సదుపాయాలతో పాటు రహదారుల ఏర్పాటు చేయడంలో, వ్యవసాయ రంగంలో సబ్సిడీ పరికరాలతో పాటు సంక్షేమ పథకాలు గ్రామీణ రైతుల దరిచేరటంలో నారా వారు రాసిన కథనాలు ఎంతగానో దోహద పడ్డాయటంలో అతిశయోక్తి ఏమాత్రం లేదు. మీడియా రంగంలో అటు తెలుగు ఇటు ఇంగ్లీష్ పత్రికలతో పాటు ఎలక్ట్రానిక్ మీడియాలో కూడా వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవం నారా వారికి మాత్రమే ఉందని చెప్పటంలో సందేహం లేదు.

## జిల్లాకలెక్టర్‌గా పనిచేసి బలీపై వెళుతున్న ముజమ్మిల్ ఖాన్‌కు సన్మానం

**ఖమ్మం-నవభూమి:** జిల్లా కలెక్టర్ గా పనిచేసి బదిలీ పై వెళుతున్న ముజమ్మిల్ ఖాన్ ను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తన క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం సన్మానించారు.





# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి:తాసిల్దార్



**ఎర్రుపాలెం,నవభూమి,జూన్ 13:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రైతు సదస్సులతో రైతుల భూ సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులు రైతు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ మన్నే ఉషా శారద అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని నరసింహపురం,బుచ్చి రెడ్డిపాలెం గ్రామాలలో రైతు సదస్సులను నిర్వహించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ ఉషా శారదమాట్లాడుతూ ప్రభుత్వం భూ సమస్యలపరిష్కారానికి భూభారత చట్టం తీసుకు వచ్చిందని తెలిపారు.గతంలో ధరణిచట్టంలో పరిష్కారం కానీ భూసమస్యలకు భూభారతచట్టంలోపరిష్కరించేందకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. నరసింహపురం రైతు సదస్సులో 109 దరఖాస్తులు,బుచ్చిరెడ్డిపాలెం రైతు సదస్సులో 50 దరఖాస్తులు అందాయని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు ఎస్ రవికుమార్,బి రాజశేఖర్, ఏఎస్ఓ జాన్ దర్గా సాహెబ్,యుడిసి శిరీష,తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది చందు,వరలక్ష్మి,రైతులు పాల్గొన్నారు.

# చొప్పకట్లపాలెం,బనిగండ్లపాడు పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం



**ఏర్రుపాలెం,నవభూమి,జూన్ 13:** బడి బాటకార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చొప్పకట్ల పాలెం,బనిగండ్లపాడు బీసీకాలనీ ప్రాథ మికపాఠశాలలనందుశుక్రవారం నూతనంగా చేరిన విద్యార్థులకుసామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బనిగండ్లపాడు,చొప్పకట్ల పాలెం గ్రామాల్లో ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు.చొప్పకట్లపాలెం పాఠశాల లో చేరినవిద్యార్థులకు హెచ్ఎం నంద్రు వెంకటేశ్వరరావు,పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న,పాఠశాల చైర్మన్ పుల్లమ్మ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంనిర్వహించారు.బనిగండ్లపాడు పాఠశాలలో నూతనంగా చేరిన 20 మంది విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం హెచ్ఎం జంగా గురునాథరెడ్డి,అంగన్వాడి సూపర్వైజర్ సరితల ఆధ్వర్యంలో నిర్వ హించారు.ఈ సందర్భంగా గురునాథరెడ్డి మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా20మందివిద్యార్థులునూతనంగా పాఠశాలలో చేరారని తెలిపారు.ప్రైవేటు పాఠశాలలకుదీటుగా ప్రభుత్వ పాఠశాల లలో విద్యాబోధన చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోఅంగన్వాడిసూపర్వైజర్ సరిత,ఐకేర్ హాస్పిటల్ ఎండి జంగా ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యాయులు చిన్నప్ప,సాంబయ్య,మధు,త్రివేణి,అమ్మఆదర్శపాఠశాల చైర్మన్ పుల్లమ్మ,అంగన్వాడి టీచర్స్ మేరీకాంతం, మేరీజ్యోతి,మహాలక్ష్మి, ఉమ,అక్కమ్మ, లక్ష్మీ,గ్రామదీపిక మహాలక్ష్మి,విజయమ్మ, కుమారి,విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం పట్ల నయీామ్ ఖురేషి దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు సంతాపం

**కొత్తగూడెం జూన్ 13 నవభూమి ప్రతినిధి:** అహ్మదాబాద్ లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాదం పట్ల కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీామ్ ఖురేషి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 265 మంది మృతి చెందటం కలచి వేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ఒక ప్రకటనలో తీవ్ర సంతాపం తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు దైవం ఆత్మ స్థైర్యం ఇవ్వాలని ప్రార్థించారు.



## అభివృద్ధి పనుల్లో ఖమ్మంను

# ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- నాట్ల కంటే ముందే రైతుల బ్యాంకు ఖాతాలో రైతు భరోసా జమ
- గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మనకు రోగాలు రావు









**ఖమ్మం నవభూమి బ్యూరో, జూన్ 13:** అభివృద్ధి పనుల్లో ఆదర్శంగా ఖమ్మంను తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రివర్యులు రఘునాథపాలెం మండలంలో పర్యటించి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. రేగులచలక గ్రామం ఎస్సీ కాలనీలో 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన, రేగులచలకలో 22 లక్షల 50 వేలతో నిర్మించిన అంతర్గత రోడ్లను ప్రారంభోత్సవం చేసారు. కోయచలక గ్రామం ఎస్సీ కాలనీలో 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు, కోయచలక నుండి కామాంచికల్ వరకు 2 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన, కోయచలకలో 16 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభోత్సవం చేసారు. కోయచలక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ ప్రశాంతంగా, కలిసి మెలిసి పని చేసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో గత పాలకులు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ అదనంగా వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా పాలనకు ప్రకృతి కూడా సహకరిస్తుందని, సమృద్ధిగా వర్షాలు పడుతున్నాయని రైతులు నాట్లు వేసేందుకు సిద్ధమయ్యారని, నాట్ల కంటే ముందే రైతుల బ్యాంకు ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో రోడ్లు ఇరుగ్గా ఉన్నాయని, భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బందులు వస్తాయని, గ్రామస్తులు చర్చించుకుని రోడ్డు విస్తరణ పనులు చేసేందుకు సహకరించాలని, ప్రజలు ఒప్పుకుంటే డబుల్ రోడ్డు వేస్తామని అన్నారు. మన గ్రామాలను పరిశుభ్రంగా పెట్టుకుంటే రోగాలు రావని, మన డబ్బులు మన చేతిలో ఉంటాయని, పిల్లలను ఉన్నత చదువులు చదివించుకొని సుఖంగా ఉండవచ్చని అన్నారు. అపరిశుభ్రత వల్ల కుటుంబాలు నాశనం అవుతాయని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసిన తర్వాత వాటి నిర్వహణ కూడా పకడ్బందీగా జరగాలని అన్నారు. రాష్ట్రంలో ఖమ్మం జిల్లాకు మంచి పేరు ఉందని, అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రిని ఒప్పించి మరో వంద కోట్లు తీసుకుని వచ్చిన వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి పనులను సమాంతరంగా చేపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు అదనంగా ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ప్రయాణం, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాల అమలుతో పాటు అభివృద్ధి పనుల్లో రాష్ట్రంలోని మిగిలిన నియోజకవర్గాల కంటే మెరుగ్గా ఖమ్మంను మంత్రి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. రైతులకు మంత్రి అన్ని రకాలుగా అండగా ఉంటూ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, రఘునాథపాలెం మండలంలో మంచుకొండ ఎత్తిపోతల పథకం నిర్మించి చెరువులలో నీళ్లు నింపడం జరిగిందని అన్నారు. ఖమ్మం నగరంలో వైద్య కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం మంత్రి, లబ్ధిదారులకు రేషన్ కార్డులను, కోయచలక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫాంలను అందజేశారు. చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డి.సి.సి.బి. చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి డి. పుల్లయ్య, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన సామ్యాతండా వాసులు

- ఆలయ నిర్మాణ దాతలకు ఘన సన్మానం

**కారేపల్లి,నవభూమి,జూన్ 13:** కారేపల్లి మండలం సామ్యాతండాలో ముత్యాలమ్మతల్లి ప్రతిష్ట వార్షికోత్సవ సందర్భంగా శుక్రవారం ఆలయ చైర్మన్ దారావత్ కళ్యాణ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ముత్యాలతల్లికి బోనాల సమర్పించారు. బోనాల సందర్భంగా డప్పువాయిద్యాలు, డీజే సౌండ్‌తో నృత్యాలు చేస్తూ బోనాల ఊరేగింపు జరిపారు. గ్రామదేవతల్కైన బద్రాయి, ముత్యాలమ్మ తల్లులకు అభిషేకాలు నిర్వహించి బోనాలను సమర్పించారు. ఈసందర్భంగా ముత్యాలమ్మతల్లి ఆలయ నిర్మాణానికి రూ. లక్ష సాయం అందించిన దాతలు గుగులోత్ అనిల్ – లక్ష్మిస్వరూప దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ దారావత్ కళ్యాణ్, కోశాధికారి రాంబాబు , వైస్ చైర్మన్ లావుడియా నాగేష్, గుగులోత్ రాజేష్, వాంకుడోత్ మహేష్ ,లకావత్ బన్సీలాల్, గుగులోత్ కిరణ్ కుమార్, గుగులోత్ సంతోష్ గ్రామ పెద్దలు బానోతు రాందాస్, గుగులోతు బిక్కులాల్, వాంకుడోత్ బాబా, పీక్లా, భూక్య లాలూ, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టి







**ఖమ్మం నవభూమి బ్యూరో, జూన్ 13:** ఖమ్మం జిల్లా కలెక్టర్ గా అనుదీప్ దురిశెట్టి శుక్రవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న అనుదీప్ దురిశెట్టి ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బదిలీ అయిన సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టి ని అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, తహసిల్దార్ లు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.

# టేకుల తండా జిపిఎస్‌లో సామూహిక అక్షరాభ్యాసం

## నూతనంగా చేరిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన ఉపాధ్యాయులు

**కామేపల్లి, నవభూమి,జూన్ 13** : కామేపల్లి మండలం టేకుల తండా ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవా రం సామూహిక అక్షర అభ్యాస కార్యక్రమా న్ని నిర్వహించారు. విద్యార్థిని,విద్యార్థులకు ఉపాధ్యాయులు మాలోతు రాజానాయక్, సఫావట్ కిషన్,తేజావత్ వీరన్న పాఠశా లలో నూతనంగా చేరిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మంచి విజ్ఞానాన్ని,విద్యాను సాధించి సరస్వతి కటాక్షములు అనుగ్రహించాలని ఆకాంక్షించారు. వారికి మంచి విద్యను అందించుటకు కృషి చేస్తామని ఉపాధ్యాయులు స్పష్టం చేసి వారిని ఆశీర్వదించి విద్యాభ్యాసం చేయడం చేయడం జరిగింది.



## ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

◆ టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సూర్యం పిలుపు




**ఖమ్మం, నవభూమి జూన్ 13:** తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభ జూన్ 21 22 తేదీ లో నిజామబాద్ జిల్లాలో జరుగుతున్నాయని ఈ సభలను జయప్రదం చేయాలని కె సూర్యం కోరారు,ఈరోజు రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ 21న భారీ కార్మిక ప్రదర్శన బహిరంగ సభ జరుగుతున్నది ఈ బహిరంగ సభలో %ఖజ×% ఆల్ ఇండియా అధ్యక్షులు అమ్రిష్ పటేల్ పాల్గొని ప్రసంగిస్తారని కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు ఈ సభల్లో ముఖ్యంగా దేశంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి రాబోయే కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాల కు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సవరణ పేరిట కార్మికులను పెట్టుబడిదారులకు కట్టు బానిసలు చేసే విధానాల వ్యతిరేకంగా పోరాడాలని ఈ మాసభల్లో ప్రధానంగా దేశంలో కార్మిక వర్గం ఎదురుకుంటున్న సమస్యలపై చర్చించటం జరుగుతుందని ఈ సభలకు తెలంగాణలో సింగరేణి, బీడీ, మున్సిపల్, భవన నిర్మాణరంగం, గ్రామపంచాయతీ మధ్యాహ్న భోజనం, మిషన్ భగీరథ, ఆశ, అంగన్వాడి, తదితర రంగాల నుండి కార్మికులు పాల్గొంటున్నారని వారు వివరించారు, టి యు సి ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం అన్వేష్ మాట్లాడుతూ దేశంలో సంఘటిత అసంఘటిత రంగం హక్కులను హరించకపోతున్న తరుణంలో ఈ మహాసభలు జరుగుతున్నాయని వారి తరపున టి యు సి ఐ పోరాడుతుందని కనీస వేతనాల చెల్లింపు చట్ట ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ధరలకు అనుగుణంగా వేతనాలను సవరించవలసిన ప్రభుత్వాలు 12 సంవత్సరాలు నుంచి కనీస వేతనాలను జీవోలను విడుదల చేయకపోవడం దారుణమైన విషయమని వారు ఆరోపించారు, కనీస పెన్షన్ 9000 రూపాయలు నిర్ణయించాలని, జులై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెను కార్మిక వర్గం జయప్రదం చేయాలని వారు కోరారు జులై 22న ప్రతినిధుల మహాసభ జరుగుతుందని ఈ ప్రతినిధుల మహాసభను ఉన్నత విద్య మండలి మాజీ చైర్మన్ ఆహ్వానసంగా అధ్యక్షులు ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి గారు ప్రారంభిస్తారని వారు తెలిపారు కావున జూన్ 21 22 తేదీల్లో నిజామాబాదులో జరిగే రాష్ట్ర సభలను జయప్రదం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా కరపత్రాలు పోస్టర్ల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని వారు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు, ఈ ప్రెస్ మీట్ లో టి యు సి ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి రామయ్య, రాష్ట్ర నాయకులు కొత్తపల్లి రవి, ఆవుల అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్, సి వై పుల్లయ్య, జిల్లా నాయకులు ములకలపల్లి లక్ష్మీనారాయణ, కంకణాలు శ్రీనివాస్, బి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం ద్వారా భూసమస్యల పరిష్కారం

◆ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు, అధికారులకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించిన అదనపు కలెక్టర్



అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి, జూన్ 13:** ప్రభుత్వం రూపొందించిన నూతన భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి మార్గం లభిస్తుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు తో కలిసి కలెక్టరెట్ లోని సమావేశ మందిరంలో సహకార శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు, కో ఆపరేటివ్ అధికారులకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి చట్టం తీసుకుని వచ్చారని, దీని ద్వారా భూ సమస్యలు సత్వర పరిష్కార మవుతాయనీ, భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్లపై ప్రజలకు అభ్యంతరం ఉంటే అప్పీల్ చేసుకునే అవకాశం భూ భారతి చట్టం కల్పించిందని, తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు అప్పీల్ చేసుకోవచ్చని, గతంలో కేవలం సివిల్ కోర్టుల ద్వారా మాత్రమే లభించే పరిష్కారం నేడు రెవెన్యూ వ్యవస్థ దగ్గర అందుబాటులో ఉంటుందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డులో మ్యుటేషన్ చేస్తారని, తహసిల్దార్ నిర్ణీత వ్యవధి 30 రోజుల లోగా విచారణ జరిపి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. పెండింగ్ సాదా బైనామా సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ భూభారతి చట్టంపై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి గంగాధర్, డిసిసిబి సీఈఓ వెంకట ఆదిత్య, వరంగల్ తెలంగాణ కో ఆపరేటివ్ యూనియన్ వైస్ ప్రిన్సిపల్ రాజయ్య, కో ఆపరేటివ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బస్ పాస్ ధరల నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం..విద్యార్థులకు ఉచిత బస్ పాసులు ఇవ్వాలి

◆ పీడీఎస్యూ జిల్లా కార్యదర్శి జి మస్తాన్ ◆ రవాణాశాఖ రీజనల్ మేనేజర్ రామయ్యకు వినతిపత్రం

**ఖమ్మంనగరం, నవభూమి, జూన్13:** పీడీఎస్యూ ఆధ్వర్యంలో పెంచిన బస్ చార్జీలను తగ్గించాలని విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులు ఇవ్వాలని రవాణా శాఖ రీజనల్ మేనేజర్ రామయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పాలన అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలపై విద్యార్థులపై పెంచిన బస్ పాస్ ధరలను వెనక్కి తీసుకుని, విద్యార్థులకు ఉచిత బస్ పాసులను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న బస్ పాస్ చార్జీల పెంపు నిర్ణయం ద్వారా విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తనున్నాయి. ఈనెల 12 నుంచి పాఠశాలలు మరియు కళాశాలలు రీఓపెన్ అవుతున్న సందర్భంగా బస్ పాస్ చార్జీలు పెంచి విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసేలా వ్యవహరిస్తున్నాదని మండిపడ్డారు. హైదరాబాద్ మెట్రో నగరంలో విద్యార్థులకు సాధారణ నెల పాస్ రూ.400 రూపాయలు ఉంటే దానిని రూ.600 రూపాయలుగా పెంచారు మరియు మూడు నెలల పాస్ రూ.1200 రూపాయల నుండి రూ.1800 రూపాయలకు పెంచడం అంటే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 11 లక్షల విద్యార్థులపై అదనపు భారాన్ని మోపడమే నగరాలలో ఉదయం, సాయంత్రం రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల తలెత్తుతున్న ఇబ్బందుల్ని అధిగమించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. బస్సులను పెంచమంటే బస్ చార్జీలు పెంచడం ప్రభుత్వ నీతిమాలిన చర్య కాబట్టి పెంచిన అన్ని రకాల చార్జీలను వెంటనే తగ్గించాలని తెలంగాణ రాష్ట్రంలో ప్రతి విద్యార్థికి ఉచిత బస్ ప్రయాణం కల్పించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారు కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు మణికంఠ అభి మహేష్ నితిన్. పాల్గొన్నారు.



# మూడు రోజుల్లో కూతురు పెళ్లి రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతి

### పెళ్లి ఇంట్లో విషాదఛాయలు

### కార్డులు పంచి వస్తుండగా ఘటన



**ఇల్లెందు జూన్ 13 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు మండలం అందుగులబోడు సమీపంలో గుండాల ప్రధాన రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్ ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఇల్లెందు పట్టణానికి చెందిన పిల్లి ఏసుదాసు (శ్రీనివాసరావు) తన మూడో కూతురు వివాహం కార్డులు పంచడానికి ద్విచక్ర వాహనంపై గుండాల వైపు వెళ్ళాడు. కార్డులు పంచి తిరిగి వసుండగా అందుగుల బొడు వద్ద రోడ్ పై కోతులు అడ్డం రావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి అడవిలోకి దూసుకుపోయింది. ఈ ఘటనలో శ్రీనివాస్ రావు మృతి చెందాడు. కాగా మూడు రోజుల్లో కూతురు పెళ్లి జరుగుతుందన్న ఆనందంలో ఉన్న ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# రైతు భరోసా పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

### కామేపల్లి ఏవో తారాదేవి



**కామేపల్లి, నవభూమి,జూన్ 13 :** రైతు భరోసా పథకానికి అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని కామేపల్లి మండల వ్యవసాయ అధికారి భూక్య తారా దేవి శుక్రవారం కోరారు. జూన్ 5, 2025 వరకు కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకం వచ్చిన రైతులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు అన్నారు.దరఖాస్తు ఫారంకు ఆధార్ కార్డు,బ్యాంక్ అకౌం ట్,పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ కాపీలను జతపరిచి సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజే యాలని కోరారు.ఈ సదవకా శాన్ని సద్వినియోగం చేసుకో వాలని ఆమె కోరారు.

# ఐకేపి గ్రామ సమాఖ్య పదాధికారులకు శిక్షణ

**జూలూరుపాడు, జూన్ 13 (నవభూమి ప్రతినిధి)**ఇందిరా క్రాంతి పథం మండల ఉషోదయ సమాఖ్యకు నూతనంగా ఎన్నికైన గ్రామ సమాఖ్య పదాధికారులకు శుక్రవారం రెండో రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్థాయి నుంచి సిఆర్పిలు హాజరై శిక్షణ నిచ్చారు. నాయకత్వ మార్పిడిలో భాగంగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధ్యక్ష కార్యదర్శులకు కోశాధికారికి వారి యొక్క విధులు బాధ్యతలు గ్రామ సంఘం నిర్వహణ పై సుదీర్ఘంగా వివరించారు. శిక్షణా కార్యక్రమంలో మండల సెర్ఫ్ సిబ్బంది ఏపీఎంలు సుహాస్,సత్యనారాయణరాజు, సీసీలు బండ్ల మధుసూదన్ రావు,రామారావు, నాగేశ్వరరావు,బాయమ్మ పాల్గొన్నారు.





### ప్రభుత్వ లక్ష్యాల సాధనలో

# బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- బ్యాంకర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో డీసీసీ
- డీఎల్ఆర్సి సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్





**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి, జూన్ 13:** ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లో బ్యాంకర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులతో డీసీసీ., డీ.ఎల్.ఆర్.సి సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో రైతులకు పంట రుణాలను లక్ష్యానికి మించి 20 శాతం అదనంగా పంపిణీ చేశామని, ఇదే స్ఫూర్తి రాబోయే ఆర్థిక సంవత్సరంలో కూడా చూపించాలని బ్యాంకర్లకు సూచించారు. మొత్తం వ్యవసాయ రంగానికి సంబంధించి గత ఆర్థిక సంవత్సరం 7 వేల 24 కోట్ల రుణ పంపిణీ లక్ష్యం కాగా 8 వేల 89 కోట్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఎం.స్.ఎం.ఈ రంగానికి సంబంధించి 2 వేల 591 కోట్ల రుణ పంపిణీ లక్ష్యానికి గాను 1975 కోట్లు మాత్రమే పూర్తి చేశామని, రాబోయే సంవత్సరంలో ఈ రంగంలో రుణ పంపిణీ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని బ్యాంకర్లకు తెలిపారు. విద్య రుణాలు, హౌసింగ్ రుణాల మంజూరుపై ప్రజలలో మరింత అవగాహన కల్పించి వాటిని వినియోగించుకునేలా చూడాలని అన్నారు. 2025-26 సంవత్సరంలో రైతులకు అందించే స్కేల్ ఆఫ్ లోన్ డిస్ట్రిబ్యూషన్ పెంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ టర్మ్ రుణాల పంపిణీపై దృష్టి సారించాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాలకు రుణాల పంపిణీ పెంచాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్రింద విజయవంతంగా నడుస్తున్న వ్యాపార యూనిట్లకు ప్రచారం కల్పించాలని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరించారు. 2025-26 వార్షిక రుణ ప్రణాళిక క్రింద వ్యవసాయ శాఖ పరిధిలో 8 వేల 244 కోట్ల రూపాయలు, ఎం.స్.ఎం.ఈ. రంగానికి 2968 కోట్ల రూపాయలు, ఇతర ప్రాధాన్యత సెక్టార్ కు 289 కోట్ల రూపాయలు, నాన్ ప్రయారిటీ సెక్టార్ క్రింద 4 వేల 682 కోట్లు మొత్తం 16 వేల 185 కోట్ల రూపాయల రుణ పంపిణీ లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగింది. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్.డి. ఓ. చేతన్ గోరేకర్, నాబార్డ్ డి.డి.ఎం. సుజిత్ కుమార్, ఎస్.బి.ఐ. ఆర్.ఎం. బి. రాజశేఖర్, టి.జి.బి. ఆర్.ఎం. కె. విజయ్ కుమార్, డి.సి.సి.బి. జి.ఎం. వసంత రావు, యు.బి.ఐ. చీఫ్ మేనేజర్ లక్ష్మీ నరసయ్య, సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, ఇతర బ్యాంకు కో ఆర్డినేటర్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తాము నేర్చుకున్న విద్య పదిమందికి ఉపయోగపడాలి

- ఇల్లెందులో ఘనంగా ప్రారంభమైన మార్గదర్శిని హైస్కూల్ నూతన భవనం
- ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

















**ఇల్లెందు జూన్ 13 నవభూమి ప్రతినిధి:** తాము నేర్చుకున్న విద్య పది మందికి ఉపయోగపడే విధంగా ఉండాలని, అప్పుడే చదివిన చదువుకు అర్థం ఉంటుందని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. విద్యార్థులు ఏ రంగంలో అయినా నిలదొక్కుకునే విధంగా ఉపాధ్యాయులు కూడా వారిని తీర్చి దిద్దాలని ఎమ్మెల్యే కోరం కోరారు. ఇల్లెందు పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ మార్గదర్శిని హైస్కూల్ నూతన భవనాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో చదువుకున్న వారందరూ అమెరికా వెళ్తే ఇక ఈ దేశంలో ఉండేది ఎవరని ఎమ్మెల్యే కోరం ప్రశ్నించారు. భారత దేశంలో నేర్చుకున్న విద్య ఈ దేశ పౌరులకు ఉపయోగపడే విధంగా నేటి విద్యార్థి లోకం ప్రయత్నించాలని అన్నారు. తల్లి తండ్రులు తమ పిల్లలను చదివించేందుకు ఎంతో ఖర్చు పెడుతున్నారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులు బుద్ధిగా చదువుకోవాలి ఎమ్మెల్యే కోరం కోరారు. పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించగా, రిసెప్షన్ రూమ్ ను మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ఆఫీస్ రూమ్ ని హైదరాబాద్ శ్రీ ఆదిత్య ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్ డాక్టర్ కె ఎస్ వి సుధాకర్ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆఫీస్ రూమ్ లో డాక్టర్ కె ఎస్ వి సుధాకర్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అర్వపల్లి రాధాకృష్ణ తో పాటు మార్గదర్శిని డైరెక్టర్లు అందరినీ ఎమ్మెల్యే కోరం కనకయ్య సన్మానించారు. అనంతరం వేదిక మీద అతిథులు అందరూ ఆసీనులై తమ సందేశాలను ఇచ్చారు. మార్గదర్శిని హైస్కూల్ కరస్పాండెంట్, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా సేవా దృక్పథంతో పాఠశాలను నడుపుతూ వేల మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. డైరెక్టర్ యాదగిరి రాంబాబు మాట్లాడుతూ ముప్పై సంవత్సరాల నాడు పాఠశాల ప్రారంభానికి సహకారం అందించిన వారందరినీ పేరుపేరునా గుర్తు చేసుకుని తన కృతజ్ఞతా భావాన్ని చాటుకున్నారు. మరో డైరెక్టర్, ప్రిన్సిపాల్ అర్వపల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ ఇల్లెందు మార్గదర్శిని విద్యాసంస్థ మంచి విద్యను అందిస్తూ, పట్టణ, మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన సందర్భాలు అనేకం ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇంకా ఈ సభలో డైరెక్టర్ లు కొంగర బ్రహ్మం, నాగార్జున, నాగేంద్ర ప్రసాద్, హైదరాబాద్ శ్రీ ఆదిత్య ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్ డాక్టర్ కె ఎస్ వి సుధాకర్, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం నాయకులు తుమ్మలపల్లి ప్రసాద్, కె. వెంకటస్వామి తదితరులు ప్రసంగించారు. ఇల్లెందులో ఒకనాడు పేరొందిన పాఠశాలలను నడిపిన సీనియర్ కరస్పాండెంట్స్ శారదా స్కూల్ కరస్పాండెంట్ బొగ్గారపు రామయ్య, ఇల్లెందు పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ సుంకరబోయిన సత్యనారాయణ లను ఈ సందర్భంగా మార్గదర్శిని హైస్కూల్ యాజమాన్యం ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా సన్మానించి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఇల్లెందులోని అన్ని ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్స్, వ్యాపార వర్గాలు, తల్లి తండ్రులు, పిల్లలు, బంధు మిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరికీ భోజన సౌకర్యం కూడా కల్పించారు.

## పీడిత వర్గాలకు కొండంత అండ సిపిఐ ఎర్ర జెండా



**జూలూరుపాడు, జూన్ 13 (నవభూమి ప్రతినిధి)** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ కార్మిక,కర్షక,అసంఘటిత రంగ బలహీన వర్గాలకు భారత కమ్యునిస్టు పార్టీ ఎర్రజెండా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సి పి ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ హామీ ఇచ్చారు. శుక్రవారం స్థానిక ఏ వి ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన జూలురుపాడు, వెంగన్నపాలెం గ్రామ స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల కబంద హస్తాల్లో మగ్గుతున్న భారత దేశానికి విముక్తి కలిగించేందుకు ఆవిర్భవించిన పార్టీ నేటి వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాడుతోందని, శత వసంతాలు పూర్తి చేసుకొని జనం గుండెల్లో చెరగని ముద్ర వేసుకుందని అని అన్నారు.దేశంలో అనేక చారిత్రాత్మక సంఘటనలకు సాక్షి గా నిలచిందని ముఖ్యంగా భూమి కోసం,భుక్తి కోసం, శ్రామిక జన విముక్తి కోసం జరిగిన సాయుధ తెలంగాణ పోరాటానికి నాయకత్వం వహించిన చరిత్ర సి పి ఐ సొంతమని వ్యాఖ్యానించారు. త్యాగాల పునాదుల మీద నిలిచిన పార్టీ కి మరణం లేదని నిరంతరం ప్రజల కోసం పోరాడతామని తెలిపారు. అనంతరం గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జి వెంకటేశ్వర్లు,ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగుల్ మీరా, సీపీఐ నాయకులు ఎల్లంకి మధు,చాంద్ పాషా తది తరులు పాల్గొన్నారు.

## బోనస్ బకాయి.. రూ.53.27 కోట్లు



**ఖమ్మం, జూన్ 12 :** ఖమ్మం జిల్లాలో సన్నరకం వడ్లు అమ్మిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.53.27 కోట్ల బోనస్ డబ్బులను చెల్లించాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం చెల్లించే మద్దతు ధర కాకుండా అదనంగా రూ.500 బోనస్ చెల్లిస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి మాటలు నమ్మి రైతులు నిలువునా మోసపోయారు. యాసంగి ముగిసి వానకాలం సీజన్ ప్రారంభమైనా చేతికి బోనస్ నగదు అందలేదు. బోనస్‌కు ఆశపడి రైతులు సన్నరకం ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించారు. అధికంగా తరుగుపోతున్నా బోనస్ వస్తుందన్న వారి ఆశలు అడియాశలయ్యాయి. ధాన్యం అమ్మిన రెండ్రోజుల్లోనే బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తామని సీఎం మాయమాటలు చెప్పారని, మూడు నెలలుగా బోనస్ డబ్బులు రూపాయి కూడా పడలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఖమ్మం జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు ఎప్పుడో పూర్తయ్యాయి. జిల్లావ్యాప్తంగా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో 351 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినప్పటికీ వాటిలో 293 కేంద్రాల్లోనే విక్రయాలు చేశారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో 131, పీఏసీఎస్ సొసైటీల ఆధ్వర్యంలో 134, మెప్మా ఆధ్వర్యంలో 2, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 26 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిద్వారా ఈ యాసంగి సీజన్‌లో 15,085 మంది రైతుల నుంచి 10,65,285.60 క్వింటాళ్ల సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేశారు. దీనికి సంబంధించి రూ.53.27 కోట్ల బోనస్ డబ్బులను రైతులకు చెల్లించాల్సి ఉంది. కానీ.. ఇప్పటివరకు రూపాయి కూడా చెల్లించలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సన్న ధాన్యానికి క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని ఎన్నికల సమయంలో ప్రకటించిన కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే గత సీజన్ నుంచే బోనస్ ఇవ్వడం ప్రారంభించింది. దీంతో రైతులు అనుకోని అదృష్టం తమ తలుపు తట్టిందని, వేలల్లో బోనస్ డబ్బులు వస్తాయని రైతులు ఎంతో ఆశపడ్డారు. దీంతో గత యాసంగి సీజన్‌లో దొడ్డురకం వరి సాగు విస్తీర్ణం బాగా తగ్గించి ఎకువ విస్తీర్ణంలో సన్నరకం సాగు చేశారు. వీరి ఆలోచనలకు తగ్గట్టుగానే గణనీయంగా దిగుబడి పెరిగింది. రాష్ట్రంలో యాసంగి సీజన్‌లో సన్నరకం వడ్ల సాగు పెరుగుతుందని ప్రభుత్వం కూడా ముందుగానే ఊహించింది.బోనస్ డబ్బులకు బ్రేక్.. ధాన్యం డబ్బులను రైతుల ఖాతాల్లో జమచేసిన ప్రభుత్వం బోనస్ చెల్లించడంలో మాత్రం తీవ్ర జాప్యం చేస్తున్నది. బోనస్ డబ్బులు ఎప్పుడెప్పుడు తమ బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయా? అని ఎదురుచూస్తున్నారు.

### రైతు ముంగిట్లో

# శాస్త్రవేత్తల ముగింపు కార్యక్రమం

- ◆ రైతులు మునగ సాగు వైపు మక్కువ చూపాలి
- ◆ డిఏవో బాబురావు





**ములకలపల్లి జూన్ 13 నవభూమి:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని వ్యవసాయ కళాశాల అశ్వరావుపేట శాస్త్రవేత్తల బృందం ములకలపల్లి మండల పరిధి జగన్నాధపురం గ్రామంలోని రైతు వేదిక నందు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డి ఎ వో బాబురావు మాట్లాడుతూ వ్యవసాయ కళాశాల అశ్వరావుపేట వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతుల ముంగిట్లోకి వచ్చి గత 45 రోజులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట క్లస్టర్ లో దాదాపు 66 గ్రామాల్లో 66 కార్యక్రమాలను నిర్వహించి రైతులకు ప్రధాన పంటలైన వరి, పత్తి, మొక్కజొన్న, ఆయిల్ పాము సాగు సాంకేతిక విజ్ఞానాన్ని మరియు నైపుణ్యాలను తెలియజేసినందుకు శాస్త్రవేత్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు నీటి కుంటలు, ఫారం పాండ్స్ వేటివి ఉపాధి పథకంలోని కూలీలను ఉపయోగించుకొని ప్రభుత్వం వారు అందిస్తున్న ఈ సౌకర్యాన్ని ప్రతి ఒక్క రైతు ఉపయోగించుకోవాలని తెలిపారు. రైతు సోదరులు మునగ సాగు వైపు కూడా మక్కువ చూపితే వారికి అదనపు ఆదాయంతో పాటు మంచి ఆరోగ్యం లభిస్తుందని సూచించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గురించి కళాశాల అసోసియేట డీన్ డా జె హేమంత కుమార్ మాట్లాడుతూ రైతు సోదరులు వ్యవసాయంలో వివిధ పంటలు సాగు చేసేటప్పుడు అధిక మోతాదులో యూరియాను వాడరాదని, అవసరానికి మించి యూరియా వాడటం వలన నేల మరియు నీరు కాలుష్యమే కాకుండా రైతులకు సాగు ఖర్చు ఎక్కువ అవుతుందని, అంతేకాకుండా వరిలో అగ్గి తెగులు మరియు దోమపోట ఉద్రిక్తత ఎక్కువ ఉంటాయని తెలిపారు. సరైన సమయంలో అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగును చేసి గులాబీ రంగు పురుగు నివారించుకోవచ్చని, సాదారణ పద్ధతి కంటే అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేస్తే అధిక దిగుబడి పొందవచ్చని తెలిపారు. ఆ తర్వాత వ్యవసాయంలో సాగునీటి ఆదా గురించి పంట మార్పిడి ఆవశ్యకత గురించి వివరించారు. అనంతరం ఏడిఏ రవికుమార్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అందించేటువంటి రాయితీల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో చెప్పినటువంటి అంశాలను రైతు సోదరులు అందరూ పాటించాలని కోరారు. రైతుల ముఖ్యంగా విత్తనాలు కొన్నప్పుడు రసీదులను భద్రపరచుకొని కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. ఆ తర్వాత జిల్లా ఉద్యాన అధికారి కిషోర్ మాట్లాడుతూ ఉద్యాన శాక అందించేటువంటి రాయితీల గురించి వివరించారు. ఆయిల్ పాము మునగ సాగు మరియు టిష్యూ కల్చర్ అరటి సాగు సంబంధించిన రాయితీల గురించి చెప్పారు. ఆ తర్వాత వ్యవసాయ కళాశాల మృత్తిక శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ భూసార పరీక్ష కోసం మట్టి నమూనా సేకరణ గురించి మరియు భూసార పరీక్ష యొక్క ఆవశ్యకత గురించి వివరించారు.భూసార పరీక్షన అనుసరించి ఎరువుల యాజమాన్యం చేపట్టడం వల్ల సాగు ఖర్చును తగ్గించుకోవచ్చని చెప్పారు. అనంతరం డాక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న లో విత్తనోత్పత్తి గురించి వివరించారు. ఆ తర్వాత డా శీరీష విస్తరణ విభాగం నుండి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రస్తావించినటువంటి అంశాల గురించి నేర్చుకొని తోటి రైతులతో పంచుకొని రానున్న పంటకాలలో పాటించడం వల్ల రైతులందరూ సుస్థిర వ్యవసాయం చేపట్ట వచ్చని తెలిపారు. డాక్టర్ పి నీలిమ, ఉద్యాన విభాగ శాస్త్రవేత్త మాట్లాడుతూ ఆయిల్ పామ్ లో అంతర పంటల సాగు గురించి వివరించారు. ములకలపల్లి మండల వ్యవసాయ అధికారి అరుణ్ మాట్లాడుతూ రైతు మిత్రులకు వ్యవసాయ శాఖ అందించేటువంటి రాయితీల తెలిపారు మండలంలో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణలో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్ ఎంతో దోహదపడ్డారని, ఈ కార్యక్రమంలో దాదాపుగా 360 మంది రైతులు, మహిళా రైతులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, వ్యవసాయ కళాశాల బోధన సిబ్బంది, జగన్నాధపురం గ్రామంలోని పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

### శారదా రామయ్య, ఇల్లెందు పబ్లిక్ స్కూల్

# సత్యనారాయణలకు ఘన సన్మానం

**ఇల్లెందు జూన్ 13 నవభూమి ప్రతినిధి:** పెద్దలను గౌరవించడం ఇల్లెందులోని మార్గదర్శిని హైస్కూల్ యాజమాన్యం వారికి వెన్నతో పెట్టిన విద్య. దానికి ప్రత్యక్ష నిదర్శనమే శుక్రవారం వారి నూతన పాఠశాల భవనం ప్రారంభోత్సవం సందర్భంగా ఇద్దరు పెద్దలను గౌరవించి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. గత ముప్పై నలభై సంవత్సరాల క్రితం ఇల్లెందులో శారదా విద్యా నికేతన్, ఇల్లెందు ప్రోగ్రెసివ్ హైస్కూల్ లు ఎంతో బాగా నడిచాయి. వేల మంది విద్యార్థులు ఆయా పాఠశాలల్లో చదివి ఉన్నత శిఖరాలకు అధిరోహించారు. ఆ పాఠశాలల కరస్పాండెంట్ లు అయిన బొగ్గారపు రామయ్య, సుంకరబోయిన సత్యనారాయణ లు శుక్రవారం మార్గదర్శిని హైస్కూల్ నూతన భవనం ప్రారంభోత్సవం కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆ ఇరువురిని వేదికపైకి ఆహ్వానించి ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా సన్మానింపజేసి పెద్దల పట్ల తమ భక్తి భావాన్ని చాటుకున్నారు.



ఈ సన్మాన కార్యక్రమం పట్ల కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరైన వారు కూడా తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. డబ్బు అనేది ఈరోజు ఉండొచ్చు, రేపు ఉండకపోవచ్చు, మనుషుల మధ్య మంచి అనుబంధమే కదా చిరకాలం నిలిచేది అని ప్రతి ఒక్కరూ అంటూ ఈ సందర్భంగా మార్గదర్శిని విద్యా సంస్థ యాజమాన్యాన్ని అభినందించారు.



